క్లుప్తంగా

వెంకయ్య మృతి బాధాకరం



నివాళులర్పిస్తున్న బాలునాయక్

డిండి : మండల పరిధిలోని వీరబోయనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగా వెంకయ్య మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం వీరబోయనపల్లిలో నిర్వహించిన వెంకయ్య దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకయ్య చిత్రపటానికి బాలు నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట డి.వెంకటేశ్వరావు, ఎస్.రాజేస్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, లింగమయ్య, భద్యా, సత్తయ్య, గిరి, తిర్పతయ్య, మైనోద్దిన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాజర్‌అలీ



నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ : తెలంగాణ ఆటో మోటార్స్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ (టీపీటీయూ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మొహమ్మద్ నాజరల్‌అలీ మీర్జా నియమితులయ్యాడు. బుధవారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు ఆయనకు నియామకపత్రం అందజేసి మాట్లాడారు. ఆటో మోటార్స్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, డ్రైవర్లు విధుల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీటీయూ నియోజకవర్గ అధ్యక్షుడు మొహమ్మద్ మహిమూద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

రైతుల ఆందోళన

మర్రిగూడ : శివన్నగూడ రిజర్వాయర్ నిర్మాణంలో అదనంగా 57.37 ఎకరాలు సేకరించారని ఆరోపిస్తూ మర్రిగూడ మండలంలోని కుదాబక్షపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు బుధవారం గ్రామంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మొదటగా 250 మీటర్లు ఉన్న కట్ట నిర్మాణాన్ని 600 మీటర్లకు పెంచారని అన్నారు. 57.37 ఎకరాలను అదనంగా సేకరించేందుకు కాంట్రాక్టర్ ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఉప ఎన్నికలో ఇచ్చిన హామీని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అమలు చేయలేదని, తమ భూమిని తమకు అప్పగించాలని 35 కుటుంబాలువారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తాళ్లపల్లి మారయ్య, మాదగోని సైదులు, మెగావత్ గణేశ్, బలరాం, బ్రహ్మచారి, జానయ్య, లక్ష్మయ్య, భిక్షమయ్య, సీత తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

నకిరేకల్ : మున్సిపాలిటీలోని మినీ స్టేడియంలో వారం రోజులపాటు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి. మొత్తం 38 టీమ్‌లు టోర్నమెంట్‌లో పాల్గొన్నాయి. మొదటి బహుమతి నకిరేకల్ క్రికెట్ క్లబ్, రెండో బహుమతి తాటికల్, మూడో బహుమతి కట్టంగూరు, నాలుగో బహుమతి వాసవీనగర్‌లు గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, గద్దం స్వామి, రాచకొండ సునీల్, చౌగోని రాములమ్మ సైదులు, రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షులు సామ శ్రీనివాస్‌రెడ్డి, క్రీడల నిర్వహణ అధ్యక్షుడు ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ధాన్యం కేంద్రాలు ప్రారంభం

చండూరు : రైతు సేవా సహకార సంఘం చండూరు ఆధ్వర్యంలో అంగడిపేట ఎస్సీ కాలనీ సమీపంలో త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని సంఘం చైర్‌పర్సన్ కోడి సుష్మ వెంకన్న అన్నారు. బుధవారం జరిగిన రైతు సేవా సహకార సంఘం పాలకవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. కస్తాల, తేరటుపల్లి గ్రామాల్లో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలన్నారు.

మునుగోడు టికెట్ సీపీఐకే కేటాయించాలి

మునుగోడు : అసెంబ్లీ ఎన్నికల పొత్తులో భాగంగా సీపీఐకి మునుగోడు స్థానాన్ని కేటాయించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుర్జ రామచంద్రం అన్నారు. గురువారం మునుగోడులోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకవేళ సీటు కేటాయించకపోతే సీపీఐ సొంతంగా పోటీ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, మాజీ జెడ్పీటీసీ గోసుకొండ లింగయ్య, నాయకులు బొల్గూరి నర్సింహ, బి.లాలు, ఈ. కైలాస్, బి. యాదయ్య, పాండు, మాదగోని సత్తమ్మ, వనం వెంకన్న, దుబ్బ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర

హాలియా : హాలియా మున్సిపాలిటీ పట్టణంలో ఏర్పాటు చేసిన పలు ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం దుర్గాదేవి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 11 రోజులపాటు వివిధ రూపాల్లో దుర్గామాతను పూజించి శోభయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. హాలియా పట్టణంలోని పురవీధుల గుండా డప్పు వాయిద్యాలు, కోలాటం, భజనలతో పాటు ప్రత్యేక ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ట్రాక్టర్‌పై అమ్మవారిని ఊరేగించారు. అనంతరం సాగర్ ప్రాజెక్టులో దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవీ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

వేములపల్లి : దేవీ నవరాత్రుల సందర్భంగా చివరి రోజు బుధవారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో భక్తులు అమ్మవారి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, కప్పి అంజయ్య, బొమ్మగాని ఎల్లయ్య, జెర్రిపోతుల వెంకన్న, పందుల పెదసైదులు, కొలిపాక సత్యం, నాగేందర్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో బుధవారం కొండమల్లేపల్లిలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి శోభాయాత్ర ఘనంగా సాగింది. ఈ సందర్భంగా మహిళలు దాండియా ఆటలు ఆడుతూ అమ్మవారి శోభాయాత్రలో పాల్గొన్నారు. అలాగే దుర్గానగర్ కాలనీలో శ్రీ ఆంజనేయ దుర్గామాత శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు అమ్మవారి కలశం, పట్టు వస్త్రాలు, లడ్డూను వేలం పాటలో భక్తులు దక్కించుకున్నారు.



కొండమల్లేపల్లి : దుర్గామాత శోభాయాత్రలో కోలాటం ఆడుతున్న మహిళలు

ఈ కార్యక్రమంలో ఆలయ దాత పసున్నూరి యుగంధర్‌రెడ్డి, కేసాని లింగారెడ్డి, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పూరి జనార్దన్, చందా ధనుంజయ్య, వీరమళ్ల వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలోని అభంగాపురంలో దుర్గామాత శోభాయాత్ర బుధవారం వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు ఘనంగా పూజలందుకున్న అమ్మవారి విగ్రహాన్ని భక్తులు కోలాహలంగా నిమజ్జనానికి తరలించారు. మహిళల కోలాటాలు, చెక్క భజనలు, యువత నృత్యాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు అమ్మవారి లడ్డూ, చీరెలు, ఇతర సామగ్రిని వేలం వేయగా భక్తులు కొనుగోలు చేసేందుకు పోటీ పడ్డారు. కార్యక్రమంలో కడియం సైదులు, గంగాధర్, లక్ష్మయ్య, మధు, కరుణాకర్, రామకృష్ణ, శ్రీకాంత్, కృష్ణ, సుధాకర్, సుఖేందర్‌రెడ్డి, అశోక్, సైదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దవూర: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చలకుర్తి గ్రామంలో భవానీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి బుధవారం ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రలో పాల్గొన్నారు. షెడ్డు నిర్మాణానికి తనవంతు సాయంగా రూ.21,116లను యూత్ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ పమ్మీ జనార్దన్‌రెడ్డి, యూత్ సభ్యులు సల్లా అంజిరెడ్డి, శంకర్‌గౌడ్, తరుణ్‌రెడ్డి, లింగస్వామి, వెంకటయ్య, చంటి, పవన్, శ్రావణ్, ముస్తఫా, సైదిరెడ్డి, కోటేష్, శివానందరెడ్డి, నాగార్జునరెడ్డి, బ్రహ్మచారి పాల్గొన్నారు.

త్రిపురారం : దసరా ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని విద్యా నగర్ కాలనీలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులు తొమ్మిది రోజులుగా దుర్గామాతకు వివిధ రూపాల్లో పూజలు చేసి బుధవారం వైభవంగా శోభా యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి చీరలు, ఇతర పూజా సామగ్రిని వేలం పాట నిర్వహించడంతో విద్యా నగర్ కాలనీ వాసులు పోటీపడ్డారు. అనంతరం కోలాటాల నృత్యాలతో దుర్గామాతను వీధుల వెంట ఊరేగింపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భవానీ భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.



వేములపల్లి : మొల్కపట్నం గ్రామంలో..



మాడుగులపల్లి : శోభాయాత్రలో గ్రామస్తులు



పెద్దవూర : చలకుర్తిలో శోభాయాత్రలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి

బీఆర్‌ఎస్ మేనిఫెస్టోకు కేసీఆరే గ్యారంటీ

● దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి : బీఆర్‌ఎస్ మేనిఫెస్టోకు కేసీఆర్ గ్యారంటీ అని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం గుడిపల్లి మండలంలోని ఘట్‌నెమళిపురం, మాదాపురం, భీమనపల్లి, ఘనిపల్లి, కేశంనేనిపల్లి, పోల్కంపల్లి, ఘనపురం, గుడిపల్లి, రోళ్లకల్లు, చిల్కమర్రి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజక అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమైందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. దేవరకొండ ఖిల్లాపై బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో వివిధ పార్టీల నుండి బీఆర్‌ఎస్‌లోకి చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వల్లపురెడ్డి, ఏడుకొండల్‌యాదవ్, అంజిరెడ్డి, ముత్యంరావు, శీలం శేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, పరమేష్‌యాదవ్, ఎర్ర యాదగిరి, చందూ నాయక్, జగన్, రవినాయక్, తదితరులున్నారు.

రవీంద్రకుమార్ గెలుపును కాంక్షిస్తూ పూజలు

చందంపేట : దేవరకొండ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ గెలుపొందాలని కోరుతూ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామంలోని అంకాలమ్మదేవాలయంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని తెల్దేవర్‌పల్లి, పాత తెల్దేవర్‌పల్లి, మోత్యతండా, బొల్లారం, యలమ్మలమంద, పాత కంబాలపల్లి, కంబాలపల్లి, పొగిళ్ల, గువ్వలగుట్ట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 31న దేవరకొండలో సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని, బీఆర్‌ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శంకర్ నాయక్, మున్నయ్యయాదవ్, రాజవర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లారెడ్డి, అనంతగిరి, లక్ష్మానాయక్, మహాలక్ష్మయ్య, శవ్వ నారాయణ, పచ్చిపాల అంజయ్య, మకట్‌లాల్ దేవానాయక్, రవి, రవి, నెహ్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దఅడిశర్ల పల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, పక్కన గుత్తా అమిత్‌రెడ్డి

సాగర్‌లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లను బొంద పెట్టాలి



పెద్దవూర : సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి

పెద్దవూర: అసెంబ్లీ ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలను బొందపెట్టడం ఖాయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీజేపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన అనుముల మండల బూత్ కమిటీలు, శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌ల సమావేశంలో బీజేపీ అభ్యర్థి కంకణాల నివేదితారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలో అవినీతి అరాచక పాలనకు నెలరోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సమావేశంలో బీజేపీ అనుముల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరబోయిన శంకర్, నాగరాజు, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబ, జిల్లా అధ్యక్షుడు పాషా, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ చలమల వెంకట్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

హాలియా : నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఈనెల 29న రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ గిరిజన సంఘం నాయకుల సమావేశం వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గిరిజన జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. కాంగ్రెస్ పార్టీ గిరిజనులను ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకున్నారే తప్ప గిరిజన అభివృద్ధికి పాటుపడిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్‌ఎస్ నియోజకవర్గం అధ్యక్షుడు బిక్షానాయక్, ఫాక్స్ జిల్లా డైరెక్టర్ జయరాం నాయక్, పెద్దవూర మండల పార్టీ అధ్యక్షుడు రవినాయక్, నాయకులు బాలాజీ, ఎంపీటీసీ రవి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చందా నాయక్, సర్పంచ్ సుశీల్‌నాయక్, మార్కెట్ డైరెక్టర్ రాజేష్‌నాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్

బీజేపీ, కాంగ్రెస్ ఓటమే లక్ష్యంగా పనిచేయాలి



సీపీఐ(ఎంఎల్) రెడ్‌స్టార్ అభ్యర్థులకు బీ ఫాం అందజేస్తున్న సైదయ్య

మిర్యాలగూడ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఓటమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని సీపీఐ(ఎంఎల్) రెడ్‌స్టార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం.సైదయ్య అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో మిర్యాలగూడ పార్టీ అభ్యర్థి మెరుగు వసంత్‌కుమార్, నాగార్జునసాగర్ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి జక్కుల నరసింహాలకు ఆయన బీ ఫాం అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రజలు సీపీఐ(ఎంఎల్) రెడ్‌స్టార్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మల్లేశ్వర్‌రావు, నరసింహా, వసంత్‌కుమార్, మార్కెండేయ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

చండూరు : రానున్న ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామానికి చెందిన పలువురు నాయకులు మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ గెలుపుకోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధిచెందాయన్నారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ నాయకుడు చనగాని వెంకన్న, యువజన విభాగం సభ్యుడు శివ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ సుజాఉద్దీన్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ సరికొండ ముత్యాలు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కట్కూరు సత్తయ్య, మాజీ ఎంపీటీసీ బొమ్మరగోని రామలింగయ్య, నిరంజన్, శ్రవణ్, రేవల్లి నరేష్, వట్టికోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

అసత్య ప్రకటనలు మానుకోవాలి

నల్లగొండ టౌన్ : పట్టణంలోని 14వ వార్డు నుంచి సీపీఎం నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు చేస్తున్న అసత్య ప్రకటనలు మానుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎండీ. సలీం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం 14వ వార్డు నుంచి సీపీఎం నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు కొందరు ప్రచారం చేశారని, అందులో నిజం లేదని పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ : శాసనసభ ఎన్నికల్లో మూడోసారి తన గెలుపే లక్ష్యంగా సోషల్ మీడియా వారియర్స్ కృషి చేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్వీ గార్డెన్స్‌లో నియోజకవర్గ స్థాయి బీఆర్‌ఎస్ సోషల్ మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను, ఇటీవల విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లో విస్తృతంగా చేరవేయాలన్నారు. ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న ఆరోపణలను సోషల్ మీడియా వేదికగా తిప్పికొట్టాలన్నారు. ఈ నెల 31న జరిగే ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరవుతున్నందున అధిక సంఖ్యలో ప్రజలను సమీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దినేష్‌చౌదరి, యూత్ మోటివేటర్ మహేంద్ర గురూజీ, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, బీఆర్‌ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ, ఏఎంసీ చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, బాబయ్య, సైదులుయాదవ్, డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి బీఆర్‌ఎస్‌లో చేరిక

సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీలో అనేక మంది చేరుతున్నారని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాడ్గులపల్లి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సుమారు 1450 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాడ్గులపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రరావు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమ కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా పేదల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. పార్టీలో చేరిన వారందరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.మోసిన్‌అలీ, సర్పంచ్‌లు యాతం లక్ష్మీనరేందర్ రెడ్డి, మారుతి వెంకట్‌రెడ్డి, కర్ర ఇంద్రారెడ్డి, అలుగుబెల్లి గోవిందరెడ్డి, ఎంపీటీసీ యాతం కోటంగరెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు పోకల రాజు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నవీన్‌రెడ్డి, నాయకులు చొక్కారావు, సోములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మండలంలోని గోగువారిగూడెం గ్రామానికి చెందిన మైలపల్లి పుల్లారావు(50) బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు పుల్లారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ రంగారావు, నాయకులు శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్



మిర్యాలగూడ అర్బన్ : ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న డీఎస్పీ, పోలీసులు



దేవరకొండ : కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

మిర్యాలగూడ అర్బన్ : ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలను పరిరక్షించడానికే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని మిర్యాలగూడ డీఎస్పీ పి. వెంకటగిరి అన్నారు. బుధవారం టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర ఆర్మీ బలగాలతో కలిసి నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పట్టణంలోని బంగారుగడ్డ, సీతారాంపురం, గీతామందిర్, ఎన్ఎస్పీ క్యాంపు పాలంతాలలో ఫ్లాగ్ మార్చ్ చేస్తూ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ నరసింహారావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

దేవరకొండ : ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తున్నట్లు దేవరకొండ డీఎస్పీ గిరిబాబు అన్నారు. బుధవారం దేవరకొండ పట్టంతో పాటు మండల పరిధిలోని తాటికోల్, కొమ్మేపల్లి, పడ్మట్‌పల్లి, కమలాపూర్ గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. పట్టణంతో పాటు మండల పరిధిలోని సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలు గల గ్రామాల్లో కవాతు నిర్వహించినట్లు డీఎస్పీ తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. దేవరకొండ సీఐ నాగభూషణరావు, ఎస్ఐ సతీష్, తదితరులున్నారు.

ప్రాజెక్టుల పేరుతో రూ.లక్షల కోట్లు దుర్వినియోగం

దేవరకొండ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో రూ. లక్షల కోట్లు దుర్వినియోగం చేసిందని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊదరి సైదులు ఆరోపించారు. బుధవారం దేవరకొండలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సొమ్మును ప్రాజెక్టుల పేరుతో దుర్వినియోగం చేస్తూ అప్పుల తెలంగాణగా మారుస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఫలాలు ప్రజలకు అందకుండానే మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ వద్ద పిల్లర్లు కుంగిపోవడం దారుణమన్నారు. ప్రాజెక్టు పనులపై ఇప్పటికైనా ప్రభుత్వం విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేశ్ చౌహాన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఇంకా నీళ్ల, నిధులు, నియామకాల కోసం ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి అభయేందర్, నియోజకవర్గ అధ్యక్షుడు వారాల ఆంజనేయులు, యేకుల రాజారావు, కొండ లలిత, వింజమూరి శేఖర్, మురళీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సైదులు

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు

నల్లగొండ : నల్లగొండ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే నల్లగొండ పట్టణంలోని పలువురు కౌన్సిలర్లు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. తాజాగా బుధవారం తిప్పర్తి మండలానికి చెందిన జెడ్పీటీసీ పాశం రాంరెడ్డితోపాటు ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, రైతు బంధు మండల అధ్యక్షుడు ముత్తినేని శ్యాంతోపాటు పది గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడారు. ఈ 30 రోజులు కష్టపడి తనను గెలిపించినట్లయితే ప్రజల కోసం 5 సంవత్సరాలు కష్టపడి పని చేస్తానని చెప్పారు.

కనగల్ : మండల పరిధిలోని శేరి లింగోటం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నర్సింగ్ సైదులుతోపాటు 30 కుటుంబాలు బుధవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ పోషమల్ల వెంకన్న, మేరెడ్డి నరేందర్‌రెడ్డి, మండలి శంకర్, చింతపల్లి వెంకన్న, వడ్డేపల్లి భిక్షం, ప్రసాద్, విజయ్, శంకర్‌రెడ్డి, శంకర్, నాగరాజు, పరమేష్ ఉన్నారు.

కొమ్మలు పాయే.. మొదళ్లు మిగిలే!



పోరెడ్డిగూడెం పంచాయతీ కార్యాలయం ప్రహరీ వెంట కొమ్మలు నరికిన కోనా కార్పస్ చెట్లు

మాడుగులపల్లి : మండలంలోని పోరెడ్డిగూడెంలో మూడేండ్ల క్రితం హరితహారంలో భాగంగా పంచాయతీ కార్యాలయం ఆవరణ, ప్రహరీ వెంట నాటిన కోనో కార్పస్ మొక్కలు పచ్చని చెట్లుగా ఎదిగాయి. కొమ్మలు ఎత్తుగా పెరగడంతో పైనుంచి వెళ్తున్న విద్యుత్ తీగలకు తగులుతున్నాయని పంచాయతీ సిబ్బంది మూడు నెలల క్రితం కొమ్మలను పూర్తిగా నరికి వేయడంతో పచ్చని చెట్లు ప్రస్తుతం మోడుగా కనిపిస్తున్నాయి. హరితహారంలో భాగంగా ప్రభుత్వం కోనా కార్పస్ మొక్కలను విరివిగా నాటింది. త్వరగా ఆకర్షణీయం పెరిగిన ఈ చెట్లతో పర్యావరణానికి, మానవాళికి లాభం కంటే నష్టమే అధికమని పరిశోధనల్లో తేలడంతో నర్సరీల్లో వీటి పెంపకాన్ని నిషేధించిన విషయం తెలిసిందే.